జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 15 | జనవరి | 2026 • పేజీలు : 3



## కొత్తగూడెం జిల్లా ప్రజలకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 14,ప్రజాజ్యోతి:** సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్‌వి.పాటిల్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే,

మిగతా 2 లో...





# బరితెగింపు వెనుక... బలమేంది..?

- బెల్ట్ షాపులపై చర్యలేవి..?
- అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..!
- తీవ్రంగా విమర్శలు.. తీరు మారని అధికారులు..?
- ఎక్సైజ్ శాఖతో పాటు రక్షణ వ్యవస్థ కామ్ డౌన్..?

పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో చూపించింది అన్న చందంగా.. సంబంధిత అధికారులు సప్పుడు చేయకపోవడంతో వైన్ షాపుల బరితెగింపుకు అంతు పొంతు లేకుండా పోతుంది. బహిరంగంగానే బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం అమ్ముకుంటూ ధనార్జనే లక్ష్యంగా వైన్ షాపులను నిర్వహిస్తున్నారు. మరి ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు అనే ప్రశ్నకి... వాళ్లేం చేస్తారు.. అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..! అనే విమర్శలే సమాధానంగా వినిపిస్తున్నాయి.




2 లో..

• బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి

## 29మంది మావోయిస్టుల లొంగుబాటు



**చర్ల, జనవరి 14:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మాలో నక్సల్ ప్రభావిత ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడంలో ఒక పెద్ద పురోగతి సాధించబడింది. బుధవారం దర్భా కేరళపాల్ ఏరియా కమిటీలలో చురుకుగా ఉన్న 29 మంది నక్సలైట్లు పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్, ఏఎస్పీ రోహిత్ షా సి ఆర్ పీ ఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే ముందు లొంగిపోయారు. గోగుండ ప్రాంతంలో భద్రతా శిబిరాన్ని ఏర్పాటు చేయడం వల్ల నక్సలైట్ కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టగలిగారు అని క్రమంగా పెరుగుతున్న భద్రతా ఉనికి, వేగవంతమైన అభివృద్ధి పనులు ప్రభుత్వ పునరావాస విధానం నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావడానికి ప్రోత్సహించాయి అని లొంగిపోయిన నక్సలైట్లందరూ దర్భా కేరళపాల్ ఏరియా కమిటీలలో చాలా కాలంగా చురుకుగా ఉన్నారు అని వివిధ నక్సలైట్ కార్యకలాపాలలో పాల్గొన్నారు అని అధికారులు అన్నారు. ఈ సందర్భంగా, పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానం నక్సలైట్లు

మిగతా 2 లో...

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

- ట్రాఫిక్ నియమాలు పాటిసేనే ప్రమాదాలకు అడ్డుకట్ట – సీఐ శ్రీలక్ష్మి



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 14, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం పెంట్లం గ్రామంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీలక్ష్మి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ సింహారెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా తలకు రక్షణ కవచం ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు భద్రతా పట్టీలు వినియోగించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ శ్రీలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువత, మహిళలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బరితెగింపు వెనుక బలమేంది..?

**బూర్గంపహాడ్ జనవరి 14 (ప్రజాజ్యోతి):** పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో చూపించింది అన్న చందంగా.. సంబంధిత అధికారులు సప్పుడు చేయకపోవడంతో వైన్ షాపుల బరితెగింపుకు అంతు పొంతు లేకుండా పోతుంది. బహిరంగంగానే బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం అమ్ముకుంటూ ధనార్జనే లక్ష్యంగా వైన్ షాపులను నిర్వహిస్తున్నారు. మరి ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు అనే ప్రశ్నకి... వాళ్లేం చేస్తారు.. అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..! అనే విమర్శలే సమాధానంగా వినిపిస్తున్నాయి. బూర్గంపాడు మండల పరిధిలోని మేజర్ పంచాయతీలైన సారపాక, బూర్గంపాడు తో పాటు సమీపంలోని సుమారు అన్ని పంచాయతీలలో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ కొనసాగుతున్నది అనేది జగమెరిగిన సత్యం. బెల్ట్ షాపులలో అమ్ముతున్న మద్యం ను అధిక ఒక్కో బాటిల్ పై ఎమ్మార్పీ కంటే సుమారు 50 నుంచి 70 రూపాయలు ఎక్కువ రేటుకు అమ్మకాలు చేస్తున్నారు. అది మాత్రమే కాకుండా రాత్రి, పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా మద్యంతోని వ్యాపారం చేయడమే కాకుండా... శాంతి భద్రతల సమస్యలు తలెత్తే విధంగా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుంది. ఇటీవల జిల్లాలో బెల్ట్ షాపుల వద్ద గొడవలు జరిగి హత్యలు చోటు చేసుకున్న సందర్భాలు కళ్ళ ముందే కనిపిస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు బెల్ట్ షాపులను కట్టడి చేయకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణకు అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయా..? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిండికేట్ తో కుదరదు... కానీ ప్రీమియం బ్రాండ్లు బెల్ట్ షాపులకే..**

**. సారపాకలో మద్యం షాపుల యజమానుల వినూత్న ప్రవర్తన...**

మండల పరిధిలోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పడిన ఐదు మద్యం షాప్ లలో సమన్వయం లేనట్లు తెలుస్తోంది. వివరాల్లోకెళ్తే సారపాక లో ఉన్నటువంటి రెండు షాపులు సిండికేట్ కు అంగీకరించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కాగా బెల్ట్ షాపులకు ప్రీమియం బ్రాండ్లను సరఫరా చేస్తూ ద్వంద్వ వైఖరి ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరైనా వెళ్లి వివరణ అడుగగా స్టాక్ అయిపోయింది వాటర్ బాటిల్ అంటూ పొంతనలేని సమాధానం చెబుతున్నట్లు పలువురు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

**– అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..!**

ప్రభుత్వం నిబంధనల ప్రకారం టెండర్ల ద్వారా ఏర్పాటుచేసిన వైన్ షాపులలో అమ్మవలసిన మద్యం వైన్ షాపులలో కంటే బెల్ట్ షాపులలోనే ఎక్కువగా అమ్ముడుపోతోంది. టెండ ర్ల ద్వారా వైన్ షాపులను దక్కించుకున్న కొందరు సిండికేట్ గా ఏర్పడి ఎక్కువగా వ్యాపారం జరిగే మధ్యాన్ని వైన్ షాపులలో అమ్మకుండా కేవలం బెల్టు షాపులకు మాత్రమే అధిక ధరకు సప్లై చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. నిబంధనలు ఎట్లా పోతే మాకేంది మా జేబులు నిండుడే మాకు కావాల్సింది అని వైన్ షాపు నిర్వాహకులు అనుకుంటున్నారో... లేదా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు అదేవిధంగా ఆలోచిస్తున్నారో... తప్పు ఎక్కడ జరుగుతుందో కానీ బెల్ట్ షాపుల వ్యవహారం మాత్రం జోరుగా నడుస్తుంది. నిబంధనలను పాటించకుండా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస వార్తలు వస్తున్నా... చలనం లేకపోవడంతో స్థానికులు ఇదెక్కడి చోద్య మ అంటూ ముక్కు మీద వేలు వేసుకోవలసిన దుస్థితి బూర్గంపాడు మండల వ్యాప్తంగా నెలకొంది. వాళ్లు చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపడం లేదు కాబట్టే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అంత మామూల్లే..! అంటూ స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నా రు. ఏది ఏమైనాప్పటికీ బహిరంగంగా నిబంధనలను బేఖాతారం చేస్తూ నడుస్తున్న బెల్ట్ షాపులను అధికారులు కట్టడి చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. బెల్ట్ షాపులపై, వాటికి అధిక ధరకు మద్యం అమ్ముకుంటున్న అందిస్తున్నవైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్థానికంగా ఏర్పాటైన వైన్ షాపులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## 29మంది మావోయిస్టుల లొంగుబాటు



(మొదటి పేజీ తరువాయి... )

హింసను విడిచిపెట్టి గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. ఈ ప్రాంతంలో శాంతి అభివృద్ధి భద్రతా దళాల చర్యతో పాటు, విశ్వాసాన్ని పెంపొందించడంపై కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఏఎస్పీ రోహిత్ షా అన్నారు. గోగుండలో శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత భద్రతా వ్యవస్థ బలోపేతం అయిందని, ఇది సాధారణ పౌరుల విశ్వాసాన్ని పెంచిందని నక్సలైట్ల ప్రభావాన్ని బలహీనపరిచిందని సి ఆర్ పీ ఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్ గఢ్ నక్సలైట్ సరెండర్/బాధితుల సహాయ పునరావాస విధానం 2025 కింద ₹50,000 ప్రోత్సాహకం ఇతర సౌకర్యాలు అందించబడతాయి అని తద్వారా వారు సాధారణ గౌరవప్రదమైన జీవితాన్ని గడపవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా, ఎస్పీ కిరణ్ చవాన్ మిగిలిన మావోయిస్టులు హింస మార్గాన్ని విడిచిపెట్టి పూనా మార్గెమ్ ప్రచారంలో చేరి శాంతి అభివృద్ధి మార్గాన్ని అవలంబించాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తగూడెం జిల్లా ప్రజలకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

(మొదటి పేజీ తరువాయి... )

రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకో వాలని, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

## క్రికెట్ టోర్నీ ప్రారంభం..



**బూర్గంపహాడ్,జనవరి14,(ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణసాగర్ కు చెందిన ఇర్రి రవికుమార్ జ్ఞాపకార్థంగా శాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని బుధవారం మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఎస్ఐ మేడా ప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని,ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటి వాణి,మాజీ జడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ,జిల్లా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బోడ దివ్య,పంచాయతీ సెక్రెటరీ నాగిరెడ్డి, ఆర్గనైజర్స్, స్థానిక యువత పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో సంక్రాతి వెలుగులు నింపాలి

♦ - జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు



**చర్ల జనవరి 14: (ప్రజా జ్యోతి ):** ఈ సంక్రాతి ప్రతి ఒక్కరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా జీవించాలని చర్ల మండల జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలకు మాల మహానాడు నాయకులకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు మిత్రులకు బంధువులకు శ్రేయోభిలాషులకు తోటమల్ల గోపాలరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సహాల నడుమ సంక్రాంతి వేడుకలు వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఈ సంక్రాంతి వెలుగులు నింపాలని అష్ట ఐశ్వర్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మండలంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండలి అని ఆ దేవుడుని వేడుకుంటున్నారని ఆయన తెలిపారు...

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ క్యాలెండర్ ఆవిష్కరణ....



**టేకులపల్లి,జనవరి14,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ క్యాలెండర్ ను టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు బుధవారం ఆవిష్కరించారు. టేకులపల్లి మండలంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య, నోముల భాస్కరాచారి, ధర్మపురి శ్రీనివాసచారి, అన్నారపు వెంకటేశ్వర్లు, కటుకోజ్వాల సురేష్, ఆకారపు స్వప్న, ఉరిమెళ్ళ యాదాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, గుంతోజు కృష్ణ , పంతంగి శ్రీను, అక్కినపల్లి యాకంబ్రచారి,గద్దోజు రమేష్, మోత్కూరి రామాచారి, చిట్టోజు శేఖర్, ఉరిమెళ్ళ భరత్ కృష్ణ పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**దమ్మపేట, జనవరి 14 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో గల గౌరవ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాజ్యోతి పత్రిక ప్రజల సమస్యలను నిస్పాక్షికంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవ చేస్తున్నదని ప్రశంసించారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై నిరంతర కృషి చేస్తోన్న ప్రజాజ్యోతి పాత్ర అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం ప్రజాజ్యోతి రిపోర్టర్ బెల్లంకొండ రామారావు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజు వెడ్స్ రాంబాయి సినిమా దర్శకుడిని సన్మానించిన టేకులపల్లి యువకులు



**టేకులపల్లి, జనవరి14, ప్రజా జ్యోతి:** ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా దర్శకుడు కాంపాడు సాయిలు ( జగదీష్) సంక్రాంతి పండుకు రెండురోజుల ముందు తన స్వగ్రామం అయిన ఇల్లందు మండలం కోమరారం గ్రామం వచ్చిన విషయం తెలుసుకొని బుధవారం టేకులపల్లి మండల యువకులు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భాను చందర్, టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్,అంతోటి రాకేష్, ఎస్. కె. నదీమ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబలో పుట్టి చిన్ననాటి నుండి కటిక పేదరికంలో పెరిగి ఏజెన్సీలు కూడా అత్యంత సినిమా పరిజ్ఞానం కలిగి ఉందని నిరూపించుకొని, నిజ జీవితంలో జరిగిన సన్నివేశాలను ధైర్యంగా తెలియజేయడం సంతోషకరం అని వారు అన్నారు.ప్రజలకు రాజు వెడ్స్ రాంబాయి సినిమా ప్రజలలో ఆదరణ ఎంతగానో రావడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు.ఏజెన్సీ మండలాల గ్రామీణ ప్రాంతాల్లో అధిక భాగం చిత్ర చిత్రీకరణ జరిగిందని పేర్కొన్నారు. మొదటి ప్రయత్నం మొదటి సినిమాలోని విజయం సాధించడం ఎంతో సంతోషకరమని వారన్నారు. ఇంకా ఇలాంటి విజయాలను మరెన్నో కలగాలని సాయిలు తరపున భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా భోగి వేడుకలు



**చంద్రుగొండ జనవరి 14 ప్రజాజ్యోతి** చంద్రుగొండ మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకూ వాడవాడలా, వీధివీధిలో, ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేశారు. వయోభేదం లేకుండా, చలిని లెక్కచేయ కుండా భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అలాగే చిన్నపిల్లలపై ఆ భగవంతుడు భోగభాగ్యాలు ప్రసాదించాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భోగి పళ్లును చిన్నారులపై పోసి దిష్టితీశారు.

# కమనీయం గోదా రంగనాథుల కళ్యాణం



**చర్ల, జనవరి 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణాన్ని మండలంలోని చల్లా బస్టాండ్ వెనుక గల సప్త ద్వార వెంకటేశ్వర స్వామి దేవాలయం, త్రికూట దేవాలయం, పాత చర్ల ఆంజనేయ స్వామి వారి దేవాలయాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు .బస్టాండ్ సమీపంలో గల సప్త ద్వార వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలని పూజారి కార్తీకేయ నిర్వహించగా గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమై అత్యంత వైభవంగా భక్తుల నడుమ సాంప్రదాయబద్ధంగా శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు గుంజి పురుషోత్తం, సత్యనారాయణ ,వెంకటరమణ మిగతా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోదారంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి చర్ల మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కన్నులారా వీక్షించి వారి కరుణాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాల స్వీకరించారు.

# ద్విచక్ర వాహనం_ కారు ఢీకొని భార్యాభర్తలకు గాయాలు



**పాల్వంచ ,కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 14,ప్రజాజ్యోతి** ద్విచక్ర వాహనం ,కారు ఢీకొన్న సంఘటనలో భార్యా,భర్తలకు గాయాలైన సంఘటన బుధవారం పాల్వంచ మండలం జరిగింది, ఇన్నుకు సంబంధించిన వివరాలు పాల్వంచ మండల పరిధిలోని పునుకుల గ్రామం వద్ద పాల్వంచ నుండి కిన్నెరసాని వైపుకు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని కారు వెనక నుండి ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి, కారు ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే క్రమంలో కారు కూడా ఒక్కసారిగా పక్కనే ఉన్న చెట్టును ఢీకొంది ఈ ప్రమాదంలో కారు స్వల్పంగా ధవసమైంది, గాయాలైన భార్యా, భర్త ఉపేందర్, శ్రావణీలను చికిత్స నిమిత్తం స్థానికులు 108 ద్వారా స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పి ఆర్ టి యు (టీఎస్) డైరీ ని ఆవిష్కరించిన కొత్తగూడెం శాసనసభ్యులు

- ఉపాధ్యాయుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా
- ఎమ్మెల్యే కూనం నేని



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 14, ప్రజా జ్యోతి** పి ఆర్ టి యు (టి ఎస్) ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని కొత్తగూడెం శాసనసభ్యులు కు నం నేని సాంబశివరావు బుధవారం ఆవిష్కరించారు, పి ఆర్ టి య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పూనెం నరసయ్య చింతపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా. కొత్తగూడెం శాసనసభ్యులు కె సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ , మహిళా అధ్యక్షురాలు జి కళావతి , జిల్లా కార్యదర్శి ఎన్ రమేష్, రాష్ట్ర నాయకులు మోహన్ , ప్రాసెట్ అధ్యక్షులు సుమన్ , కొత్తగూడెం మండల అధ్యక్షులు కే భాస్కర్ , చుంచుపల్లి మండల అధ్యక్షులు సిద్దయ్య , సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు , లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు లక్పతి , టి సూరయ్య పాల్గొన్నారు

# పెంట్లం గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

- సర్పంచ్ కారం శివ ఆధ్వర్యంలో దీపోత్సవం ఆవరణలో నిర్వహణ





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 14, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల పెంట్లం గ్రామపంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా దీపోత్సవం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కారం శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ సింహారెడ్డి నిర్ణయాధికారులుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతి తాటి స్వప్న, రెండవ బహుమతి మాయర నాగశిరోమణి, మూడవ బహుమతి కుర్సం ఝాన్సీ గార్లు సాధించారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. సంక్రాంతిని గ్రామస్తులు ముందుగానే ఆనందోత్సవాలతో జరుపుకున్నట్టుగా వాతావరణం కనిపించింది. కార్యక్రమం గ్రామ ఐక్యతను మరింత బలపరిచిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజా ప్రతినిధులు, పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

- - పండుగకు కూతురి ఇంటికి వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి





**చంద్రుగొండ జనవరి 14 ప్రజా జ్యోతి** సంక్రాంతి పండుగను కూతురి ఇంటలో చేసుకునేందుకు సంతోషంగా వచ్చిన ఆ వృద్ధురాలు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు గ్రామానికి చెందిన జగన్నాథ లక్ష్మి (70) అనే వృద్ధురాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ గ్రామంలో ఉన్న తన కూతురు బి నాగేంద్రమ్మ ఇంటికి సంక్రాంతి పండుగ సందర్భంగా చంద్రుగొండకు ఆమె ఆటోలో వచ్చింది. జాతీయ రహదారిపై పక్కనే ఉన్న తన కూతురు హోటల్ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటే క్రమంలో గుంటూరు నుంచి భద్రాచలం వెళ్తున్న భద్రాచలం ఆర్టీసీ డిపో బస్సు బలంగా ఢీకొట్టడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. పండుగ వేళ కూతురి ఇంటికి సంతోషంగా వచ్చిన ఆ తల్లి కూతురిని చూడకుండానే మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. కూతురు నాగేంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు.

# విద్యుత్ ను పొదుపుగా వాడాలి



**చర్ల, జనవరి 14: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం ఉచిత విద్యుత్ పొందుతున్న రైతులకు ఉపముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పొందుతున్న రైతులకు 200 యూనిట్లు వాడుకుంటున్న గృహజ్యోతి వినియోగదారులకు నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ లెటర్ పంపిన సందర్భగా మండలంలోని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది గ్రీటింగ్ లెటర్ ను ప్రతి వినియోగదారుడికి అందజేస్తూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే 200 యూనిట్లు విద్యుత్తు వినియోగించుకోవాలని విద్యుత్తును పొదుపుగా వాడాలని . రైతులు వ్యవసాయ మోటార్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏడీఈ. పి. ప్రభాకర్ రావు , ఏఈ . డి .వెంకటేశ్వరరావు, సబ్ ఇంజనీర్ బి.యుగేందర్ , సిబ్బంది మొత్తం పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

- ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన
- జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్



**టేకులపల్లి,జనవరి14,ప్రజాజ్యోతి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని టేకులపల్లి మండల తావుర్య తండలో కాంగ్రెస్ నాయకులు బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ,మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని ఆయన అన్నారు.ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి,రెండవ బహుమతి,మూడవ బహుమతిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అను, నాయకులు ఉమేష్, రమేష్,సురేష్,సురేందర్, దేవా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా భోగి పండుగ వేడుకలు



**పాల్వంచ ,కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 14, ప్రజాజ్యోతి:** భోగి పండుగ సందర్భంగా పాల్వంచలో అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు భోగి పండుగ ను బుధవారం ఘనంగా జరుపుకున్నారు, భోగి పండుగను పురస్కరించుకొని మహిళలు ఉదయాన్నే స్థానమాచరించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇంటి ఎదుట వారి వారి కుటుంబ సభ్యులతో భోగి మంటలను వేసి పండుగ విశిష్టత చాటుకున్నారు, అదేవిధంగా భక్తులు పాల్వంచ పట్టణ, మండలంలోని వివిధ ఆలయాలకు వెళ్లి దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,